# ఉగాది పండుగ

## తిథి ప్రాసస్త్యము

ఉగాది తెలుగు వారి సంవత్సరాది పండుగ. చాన్ద్రమానమును అనుసరించి, చైత్ర శుక్లప్రతిపత్తు (శుద్ధపాడ్యమి) ఈ పండుగ తిథిగా నిర్ణయించబడినది. బ్రహ్మపురాణము కూడా చైత్ర శుక్ల పాడ్యమే సంవత్సరాది అని ప్రతిపాదించినది. ప్రాచీనకాలములో భారతీయులు అందఱూ చైత్ర శుక్ల పాడ్యమి నాడు సంవత్సరాది జరుపుకునేవారు. కాని కాలక్రమేణ సౌర్య, బార్హ్యస్పత్యాది మన్వన్తర గణనములో, మరియు శాలివాహన, విక్రమార్క శకములలో గల తేడాల వలన ప్రస్తుతం భారతదేశములో వివిధ ప్రాంతాలలో వివిధ దినానలో సంవత్సరాదిని జరుపుకుంటున్నాము. ఆన్ధ్ర, మహారాష్ట్ర మరియు కర్ణాటక దేశములలో మాత్రము చైత్ర శుక్ల పాడ్యమియే సంవత్సరాది. శాలివాహన శకాది ఈ తిథియే కావడము మరో విశేషము.

బ్రహ్మాణ్డపురాణము ప్రకారము ఈ తిథి సంవత్సరాదియేకాదు, బ్రహ్మ సృష్టిని ప్రారంభించిన దినము కూడా! ఈరోజే బ్రహ్మ వివిధ దేవతలను సృష్టించి ఆయాపనులలో నియోగించాడట. ఈ మహత్తర తిథినాడు ప్రారంభించిన సృష్టి ఇప్పటి వరకు అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నది. కావున ఈ తిథి సకల శుభకార్యాలను ప్రారంభించుటకు అనువైనది. తదనుసారంగా ఆన్ధ్రకర్షకులు ఉగాదినాడు ఏరువాకసాగుతారు (దున్నడం ప్రారంభిస్తారు). పరబ్రహ్మ స్వరూపుడైన శ్రీరాముడు వనవాసానన్తరం సీతాసమేతుడై సాకేతపురమునకు (అయోధ్యకు) ప్రయాణమైనది కూడా ఈ తిథియందే. ఇన్ని విశేషాలను సంతరించుకున్న ఈ తిథి మనకు ఉగాది సంవత్సరాది పండుగ కావడం తెలుగువారి అదృష్టము.

## ఉగాదినాడు ఆచరించ వలసిన ముఖ్యకార్యాలు

ధర్మసిన్ధువు ఇత్యాది శాస్త్రగ్రంథాల ప్రకారము ఈ క్రింద వివరించబడిన కార్యములు ఆచరణీయములు.

**గృహధ్వజారోహణము:** ప్రతియింటా ఈనాడు విజయానికి చిహ్నమైన ధ్వజమును (జెండాను) నిలపాలి. ఈనాడు మహేన్ద్రుడు అమరావతిలో ధ్వజస్తంభాలను సెలకొల్పుతాడని ఆ దేవరాజును అనుసరించి మనముకూడా ధ్వజారోహణము చేయాలి. మీదుమిక్కిలి కొన్ని గ్రంథాల ప్రకారము ఈనాడు బ్రహ్మ, ఇన్ద్ర ధ్వజాలను పూజించమని ఉన్నది.

ప్రస్తుతము తెలుగువారిలో ఈ ఆచారము గృహప్రక్షాళణము, మామిడి ఆకుల తోరణాలతో అలకరించుట వంటి కార్యాలకు పరిమితమైనది. మనకు స్వరాజ్యప్రాప్తి కలిగిన రోజులలో భారతదేశ జెండాను ఉగాదినాడు ప్రతిష్ఠాపించుట ఆచరణలో ఉండేది.

**తైలాభ్యంగనము:** ఉగాదినాడు నువ్వులనూనెతో తలంటి పోసుకోవటం అతిముఖ్యమైన ఆచారము. ఉగాది నూత బృహత్కార్యములకు ఆది కావున, అట్టి రోజున అభ్యఙ్గనము ఆచరించుట మఙ్గళకరము. శాస్త్రాలు ఉగాదినాడు తలంటుకోనివాడు నరకాని పోతాడని ఘోషిస్తున్నాయి. అనగా మంగళస్నానమాచరించి శుచియై మంచిపనులకు నడుంకట్టమని, బద్ధకం వదలమని పెద్దల బోధన.

**నవ వస్త్రాభరణధారణం, ఛత్రచామరాది స్వీకరణం:** విధాయక కార్యాలలో మరో ముఖ్యమైనది క్రొత్త బట్టలు కట్టుకోవడం, శక్తికొలది క్రొత్త ఆభరాలను ధరించడం. గొడుగు–విసనకఱ్ఱ వంటి ఉపయుక్త కరమైన వస్తువులను సేకరించి ఉంచుకోవడం. వీలుకలవారు బీదవారికి, పండితులకు వీటిని దానమివ్వుట శ్రేష్ఠము. క్రొత్త బట్టలు, నగలు దేహానికి అలంకరించుకోవడం మంగళకరము. మీదుమిక్కిలి ప్రారంభించబోవు ధర్మకార్యాలకు ఉత్సాహజనకమైనవి.

**దమనేన బ్రహ్మపూజనము:** ఉగాది పర్వమున బ్రహ్మ పూజ విధాయకమని స్మృతి కౌస్తుభము, పురుషార్థ చిన్తామణి సూచిస్తున్నాయి. చతుర్ముఖుడు ఉగాదినాడు సృష్టిరచన చేసిన కారణముగా ఈనాడు బ్రహ్మపూజ ప్రసస్తము.

ఆరోగ్యప్రదమైన దమనము తో బ్రహ్మను పూజించుట మిక్కిలి ఉత్తమము. బృహత్కార్యాలను తలపెట్టేముందర ఈనాడు జగజ్జనకుడైన పరమేష్టిని కృతజ్ఞతాపూర్వకముగా ప్రార్థించడం మన కర్తవ్యం. భృగు మహర్షి శాపానుసారము విధివిధాయక పూజలు బ్రహ్మదేవునికి మన ఆచారాములలో లేనందున, సృష్టి–స్థిత్యాదులకు హేతువులైన ఈ క్రింది వానిని స్మరించుట, పూజించుట సరళోపాయము:

యుగములు:

౧. కృతయుగము
౨. త్రేతాయుగము
౩. ద్వాపరయుగము
౪. కలియుగము

పుణ్యకాలాలు:

౧. ఉత్తరాయణము
౨. దక్షిణాయనము

ఋతువులు:

౧. వసన్తఋతువు
౨. గ్రీష్మఋతువు
౩. వర్షఋతువు
౪. శరదృతువు
౫. హేమన్తఋతువు
౬. శిశిరఋతువు

మాసములు:

౧. చైత్రమాసము
౨. వైశాఖమాసము
౩. జ్యేష్ఠమాసము
౪. ఆషాఢమాసము
౫. శ్రావణమాసము
౬. భాద్రపదమాసము
౭. ఆశ్వీయుజమాసము
౮. కార్తీకమాసము
౯. మార్గశిరమాసము
౧౦. పుష్యమాసము
౧౧. మాఘమాసము
౧౨. ఫాల్గుణమాసము

వారములు:

౧. భానువాసరము
౨. ఇన్దువాసరము
౩. భౌమ్యవాసరము
౪. సౌమ్యవాసరము
౫. గురువాసరము
౬. భృగువాసరము
౭. మన్దవాసరము (స్థిరవాసరము)

పక్షాలు:

౧. శుక్లపక్షము
౨. కృష్ణపక్షము

తిథులు:

(శుక్లపక్షము)
౧. శుద్ధ పాడ్యమి
౨. శుద్ధ విదియ
౩. శుద్ధ తదియ
౪. శుద్ధ చవితి
౫. శుద్ధ పఞ్చమి
౬. శుద్ధ షష్ఠి
౭. శుద్ధ సప్తమి
౮. శుద్ధ అష్టమి
౯. శుద్ధ నవమి
౧౦. శుద్ధ దశమి
౧౧. శుద్ధ ఏకాదశి
౧౨. శుద్ధ ద్వాదశి
౧౩. శుద్ధ త్రయోదశి
౧౪. శుద్ధ చతుర్దశి
౧౫. పౌర్ణమి

(కృష్ణపక్షము)
౧. బహుళ పాడ్యమి
౨. బహుళ విదియ
౩. బహుళ తదియ
౪. బహుళ చవితి
౫. బహుళ పఞ్చమి
౬. బహుళ షష్ఠి
౭. బహుళ సప్తమి
౮. బహుళ అష్టమి
౯. బహుళ నవమి

౧౦. బహుళ దశమి
౧౧. బహుళ ఏకాదశి
౧౨. బహుళ ద్వాదశి
౧౩. బహుళ త్రయోదశి
౧౪. బహుళ చతుర్దశి
౧౫. అమావాస్య

నక్షత్రాలు, సంబంధిచిన వృక్షాలు:

౧. అశ్విని – వృష
౨. భరణి – యమకర
౩. కృత్తిక – మేడి
౪. రోహిణి – జంబు
౫. మృగశిర – చండ్ర
౬. ఆర్ద్ర – నల్ల జువ్వి
౭. పునర్వసు – పెదురు
౮. పుష్యమి – పిప్పల
౯. ఆశ్లేష – పున్నాగ
౧౦. మఖ – మఱ్ఱి
౧౧. పుబ్బ – మోదుగ
౧౨. ఉత్తర – అక్ష
౧౩. హస్త – అరిష్ఠ
౧౪. చిత్త – శ్రీ
౧౫. స్వాతి – అర్జున
౧౬. విశాఖ – విరంకత
౧౭. అనూరాధ – పొగడ
౧౮. జ్యేష్ఠ – విష్టి
౧౯. మూల – సర్జ
౨౦. పూర్వాషాఢ – కంజల
౨౧. ఉత్తరాషాఢ – పనస
౨౨. శ్రవణం – జిల్లేడు
౨౩. ధనిష్ఠ –
౨౪. శతభిషం – కదంబ
౨౫. పూర్వాభాద్ర – మామిడి
౨౬. ఉత్తరాభాద్ర – వేప
౨౭. రేవతి – ద్రాక్ష

యోగములు:

౧. విష్కంభము
౨. ప్రీతి
౩. ఆయుష్మాన్
౪. సౌభాగ్యము
౫. శోభనము
౬. అతిగండము
౭. సుకర్మము
౮. ధృతి
౯. శూలము
౧౦. గండము
౧౧. వృద్ధి
౧౨. సిద్ధి
౧౩. వ్యాఘాతము
౧౪. హర్షణము
౧౫. వజ్రము
౧౬. సిద్ధి
౧౭. వ్యతీపాత్
౧౮. వరీయాన్
౧౯. పరీఘము
౨౦. శివము
౨౧. సిద్ధము
౨౨. శుభము
౨౩. శుభ్రము
౨౪. బ్రాహ్మము
౨౫. ఐన్ద్రము
౨౬. వైధృతి

కరణములు:

౧. బవ
౨. బాలవ
౩. కౌలవ
౪. కైతుల
౫. గరజి
౬. వణజి
౭. శకుని
౮. భద్ర
౯. చతుష్పాత్త్
౧౦. నాగవము
౧౧. కింస్తుఘ్నము

రాశులు:

౧. మేషము
౨. వృషభము
౩. మిథునము
౪. కర్కాటకము
౫. సింహము
౬. కన్య
౭. తుల
౮. వృశ్చికము

౯. ధనుస్సు
౧౦. మకరము
౧౧. కుమ్భము
౧౨. మీనము

నవగ్రహములు:

౧. సూర్యుడు
౨. చన్ద్రుడు
౩. అఙ్గారకుడు
౪. బుధుడు
౫. బృహస్పతి
౬. శుక్రుడు
౭. శనైశ్చరుడు
౮. రాహువు
౯. కేతువు

సప్తఋషులు:

౧. కశ్యపుడు
౨. అత్రి
౩. భరద్వాజుడు
౪. విశ్వామిత్రుడు
౫. గౌతముడు
౬. జమదగ్ని
౭. వశిష్ఠుడు

అష్టదిక్కులు:

౧. ప్రాచీ (తూర్పు, పూర్వదిక్కు)
౨. ఆగ్నేయము
౩. అవాచీ (దక్షిణము)
౪. నైరృతి
౫. ప్రతీచీ (పడమర, పశ్చిమము)
౬. వాయవ్యము
౭. ఉదీచీ (ఉత్తరము)
౮. ఈశాన్యము

దిక్పాలకులు:

౧. ఇన్ద్రుడు
౨. అగ్ని
౩. యముడు
౪. నిరృతి
౫. వరుణుడు
౬. వాయువు
౭. కుబేరుడు
౮. ఈశానుడు

దిక్పాల పట్టణములు:

౧. అమరావతి
౨. తేజోవతి
౩. సంయమిని
౪. కృష్ణాఙ్గన
౫. శ్రద్ధావతి
౬. గన్ధవతి
౭. అలకాపురి
౮. యశోవతి

దిక్పాలకుల భార్యలు:

౧. శచీదేవి
౨. స్వాహాదేవి
౩. శ్యామలాదేవి
౪. దీర్ఘాదేవి
౫. కాళికాదేవి
౬. అఞ్జనాదేవి
౭. చిత్రరేఖ
౮. పార్వతీదేవి

దిక్పాల వాహనాలు:

౧. ఐరావతము
౨. తగరు
౩. కుహిషము
౪. నరుడు
౫. మకరము (ముసలి)
౬. సారఙ్గము (లేడి)
౭. అశ్వము (గుఱ్ఱము)
౮. వృషభము

దిక్పాలకుల ఆయుధాలు:

౧. వజ్రము
౨. శక్తి
౩. దణ్డము
౪. కున్తము
౫. పాశము
౬. ధ్వజము

౭. ఖడ్గము
౮. త్రిశూలము

అష్టదిగ్గజములు:

౧. ఐరావతము
౨. పుణ్డరీకము
౩. వామనము
౪. కుముదము
౫. అఙ్జనము
౬. పుష్పదన్తము
౭. సార్వభౌమము
౮. సుప్రతీకము

దిగ్గజాల భార్యలు:

౧. అభ్ర
౨. కపిల
౩. పిఙ్గళ
౪. అనుపమ
౫. తామ్రపర్ణి
౬. శుభ్రదన్తి
౭. అఙ్గన
౮. అఙ్జనావతి

సప్తసముద్రాలు:

౧. లవణ
౨. ఇక్షు
౩. సుర
౪. సర్పి
౫. దధి
౬. క్షీర
౭. శుద్ధోదక

సప్తద్వీపములు:

౧. జంబూద్వీపము
౨. పక్షద్వీపము
౩. కుశద్వీపము
౪. క్రౌఞ్చద్వీపము
౫. శాకద్వీపము
౬. శాల్మలద్వీపము
౭. పుష్కరద్వీపము

సప్తవర్షములు:

౧. భరత
౨. కిమ్పురుష
౩. హరి
౪. ఇలావృత
౫. రమ్యక
౬. హైరణ్యక
౭. కురు
౮. భద్రాశ్వ
౯. కేతుమాలి

అష్టపర్వతాలు:

౧. హిమాచలము
౨. హేమకూటము
౩. నిషదము
౪. నీలము
౫. శ్వేతము
౬. శృఙ్గి
౭. మాల్యవన్తము
౮. గన్ధమాధనము

నవఖణ్డాలు:

౧. భరత
౨. ఇన్ద్ర
౩. చారు
౪. గభస్తి
౫. నాగ
౬. తామ్ర
౭. వారుని
౮. సౌమ్య
౯. గన్ధర్వ

ఊర్ధ్వలోకాలు:

౧. భూలోకము
౨. భువర్లోకము
౩. స్వర్గలోకము
౪. మహర్లోకము
౫. జనోలోకము
౬. తపోలోకము
౭. సత్యలోకము

అధోలోకాలు:

౧. అతలము
౨. వితలము
౩. సుతలము
౪. తలాతలము
౫. రసాతలము
౬. మహాతలము
౭. పాతాళము

పఞ్చాఙ్గాలు:

౧. తిథి
౨. వాసరము
౩. నక్షత్రము
౪. యోగము
౫. కరణము

షడ్చక్రవర్తులు:

౧. హరిశ్చన్ద్రుడు
౨. నలుడు
౩. పురుకుత్సుడు
౪. పురూరవుడు
౫. సగరుడు
౬. కార్తవీర్యార్జునుడు

సప్తవాయువులు:

౧. ఆవహము (పృథివి – మేఘ)
౨. ప్రవహము (మేఘ – రవి)
౩. అనువహము (రవి – చన్ద్ర)
౪. సంవహము (చన్ద్ర – నక్షత్రము)
౫. వివహము (నక్షత్ర – గ్రహ)
౬. పరావహము (గ్రహ – సప్తర్షి)
౭. పరివహము (సప్తర్షి – ధృవ)

అష్టవసువులు:

౧. వరుణుడు
౨. వృషభుడు
౩. నహుషుడు
౪. జయుడు
౫. అనిలుడు
౬. విష్ణువు
౭. ప్రత్యూషుడు
౮. ప్రభాసుడు

నవబ్రహ్మలు:

౧. మరీచి
౨. భరద్వాజుడు
౩. అఙ్గీరసుడు
౪. పులస్త్యుడు
౫. పులహుడు
౬. క్రతువు
౭. దక్షుడు
౮. వశిష్ఠుడు
౯. వామదేవుడు

నవరత్నాలు:

౧. వజ్రము
౨. వైఢూర్యము
౩. గోమేధికము
౪. పుష్యరాగము
౫. మరకతము
౬. మాణిక్యము
౭. నీలము
౮. ప్రహాళము
౯. ముత్యము

నవధాన్యములు:

౧. వడ్లు
౨. ఉలవలు
౩. పెసలు
౪. మినుములు
౫. నువ్వులు
౬. గోధుమలు
౭. అనుములు
౮. కందులు
౯. శనగలు

కార్యసిద్ధికై వివిధ దేవతలను కృతజ్ఞతాపూర్వకముగా పూజించుట శ్రేష్ఠము. ఏ దేవతలను సంవత్సరాది యందు ఏ తిథులలో పూజించవలెనో ఈ క్రింద సంక్షిప్తపఱచి ఉన్నది:

౧. చైత్ర శుద్ధ పాడ్యమి – బ్రహ్మకు
౨. చైత్ర శుద్ధ విదియ – ఉమ, శివ, అగ్నులకు
౩. చైత్ర శుద్ధ తదియ – గౌరీశఙ్కరులకు
౪. చైత్ర శుద్ధ చవితి – గణపతికి
౫. చైత్ర శుద్ధ పఞ్చమి – నాగులకు
౬. చైత్ర శుద్ధ షష్ఠి – సుబ్రహ్మణ్యునకు
౭. చైత్ర శుద్ధ సప్తమి – సూర్యనారాయణునకు
౮. చైత్ర శుద్ధ అష్టమి – మాతృదేవతకు
౯. చైత్ర శుద్ధ నవమి – మహిషాసురమర్దినికి
౧౦. చైత్ర శుద్ధ దశమి – ధర్మరాజుకు
౧౧. చైత్ర శుద్ధ ఏకాదశి – మునులకు
౧౨. చైత్ర శుద్ధ ద్వాదశి – శ్రీ మహావిష్ణువుకు
౧౩. చైత్ర శుద్ధ త్రయోదశి – కన్దర్పునకు
౧౪. చైత్ర శుద్ధ చతుర్దశి – శఙ్కరునకు
౧౫. చైత్ర పౌర్ణమి – శచి, ఇన్ద్రులకు

**మహాశాన్తి:** సంవత్సరాదినాడు కుటుంబ, దేశ, లోక శ్రేయస్సునకై మహాశాన్తి చేయుట ప్రసస్తము. పూర్వకాలములో సంవత్సరేష్టి అను యజ్ఞమును చేయుట ఆచరణలో ఉండేది.

**నిమ్బకుసుమ భక్షణము:** భారతీయుల పండుగలు, ఆచారాలు ప్రకృతికి, సహజత్వానికి అతిదగ్గరగా ఉంటాయి. ఏ ఏ ఋతువులలో ఏ ఏ పంటలు పండుతాయో విచారించి, వానిలో దివ్యౌషధాలను ఎంచి, ఆ ఆ కాలాలలో జరిపే పండుగలలో ఆయా ఔషధాలను ముందుగా భగవత్సమర్పణము (నైవేద్యము) చేసి స్వీకరించడం మన ఆచారం. దీనివలన ప్రకృత్యానుసారము లభించే దివ్యౌషధాలను కలక్రమములో విధాయకముగా స్వీకరించుట జరుగుచున్నది. దీనికి ఉత్తమతార్కాణము ఉగాదినాడు వేపపువ్వు (ఉగాది పచ్చడి) తినడము.

వేప ఔషధతత్త్వాలు మనకు తెలియనివికావు. వేప తినడం వలన ఏరకమైన రక్తవికార బాధలుండవు. పఞ్చాఙ్గకర్తలు వసన్తోత్సవం (హోలీ) సందర్భంలో “చూత కుసుమ భక్షణము” (మామిడి పూవ్వు తినడం) ముఖ్యమని వివరిస్తారు. ఉగాది వసంత ఋత్వాదిని కూడా సూచిస్తుంది కావున తెలుగువారు ఈ రెండు సూత్రాలను మేళవించి (వేప పువ్వును, మామిడి ముక్కలను వేసి) ఉగాది పచ్చడిని తయారుచేసి దానిని భగవదార్పణం చేసి, సేవిస్తారు. ఇంతేకాక ఉగాదికి కొంత ముందే క్రొత్త చింతపండు, క్రొత్త బెల్లం లభ్యమవుతాయి. కాని క్రొత్త చింతపండు, క్రొత్త బెల్లం వాడడము ఆరోగ్యము కాదని తెలిసినవారై తెలుగు వారు వానిని ఉగాది వరకు నిలువ ఉంచి, ఈ రోజున భగవత్ప్రసాదముగా ఉగాది పచ్చడిలో కలుపుకుని సేవిస్తారు. ఉగాది పచ్చడి ద్వారా తెలుగువారు ఏడాదికాపులో మామిడిని కూడా భగవత్కైఙ్కర్యము చేసిన తరువాతే తినడం జరుగుతోంది.

"శ్లో. యద్వర్షాదౌ నిమ్బసుమం శర్కరామ్ల ఘృతైర్యుక్తమ్ ।
భక్షితం పూర్వయామేస్యాత్తద్వర్షం సౌఖ్యదాయకమ్ ॥"

ఈ ప్రమాణము ప్రకారము, ఉగాది నాడు వేపాకు, చక్కర, ఆమ్లము (పైనచెప్పిన కారణముగా మనకు పులుపును ఇచ్చేవి చింతపండు, మామిడి ముక్కలు), నెయ్యి (భారతీయులు ఏ తినేపదార్థములోనైనా ఆవునెయ్యిని వేసి శుద్ధిచేసి యజ్ఞాహుతితో సమానమైన ఆ పదార్థమును భగవంతునికి నివేదనము చేసి స్వీకరిస్తారు కదా), కలిపి మొదటి జాము ముందే (జాముకాలమంటే సూర్యోదయము నుండి సూర్యాస్తమానము వరకు కాలములో ఐదో వంతు) స్వీకరించాలి. ఇలా చేస్తే ఆ సంవత్సరమంతా సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని ఈ ప్రమాణము తెలుపుతోంది.

**పఞ్చాఙ్గశ్రవణము:** ఉగాదినాడు పఞ్చాఙ్గపూజ చేసి, మధ్యాహ్నికకాలములో పఞ్చాఙ్గశ్రవణము చేయాలి. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములు అనే ఐదు అఙ్గములు కలది పఞ్చాఙ్గము. సంపద, దీర్ఘాయువు, అఘనాశనం, ఆరోగ్యం, కార్యజయం కోరేవారు పఞ్చాఙ్గజ్ఞానులై ఉండాలి. పఞ్చాఙ్గము ద్వారా సంవత్సరములోని పండుగలు, నోములు–వ్రతాలు చేయవలసిన రోజులు, శుభకార్యాదులకు మంచిరోజులు మొదలైనవి తెలుసుకొనవచ్చును.

"శ్లో. శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్వప్నదోషాపహం గఙ్గాస్నాన విశేషపుణ్య ఫలదం గోదానపుణ్యం నృణామ్ ।
ఆయుర్వృద్ధిదముత్తమం శుచికరం సన్తాన సమ్పత్ప్రదం నానా కర్మసుసాధనం సముచితం పఞ్చాఙ్గమాకర్ణ్యతామ్ ॥"

ఇంత విశిష్టతను సంతరించుకున్న పఞ్చాఙ్గశ్రవణం మన ఉగాది పండుగలోని ముఖ్యభాగము.

**ప్రపాదాన ప్రారమ్భము:** ప్రపాదానమనగా చలివేంద్రము. ఉగాది వసన్త ఋత్వాది కావున మఱియు రానున్న ఎండాకాలము కావున చలివేన్ద్రాలు మొదలుపెట్టుటకు మంచిరోజు. మానవసహజీవనానికి తోడ్పడే ఇట్టి అంశాలను మన పండుగలలో భాగాన్ని చేసిని మన పెద్దలకు శతకోటి వన్దనాలు.

**రాజదర్శనము:** సంవస్తరాది నాడు మనకు శ్రేయస్సు కోరేవారిని దర్శించి, పెద్దలను పూజించి వారి ఆశీర్వాదాలను పొంది ప్రారంభించ బోయే సత్కార్యాలను జయప్రదం కావించుకోవాలన్నదే మన పెద్దల ఉద్దేస్యము. రాజుకన్నా హితవుకోరేవారు (అప్పటిలో రాజులు ప్రజాహితులై ఉండేవారు కాబోలు) ఉండరు కాబట్టి ఆయన దర్శనము చేయాలన్న సామ్ప్రదాయం వచ్చింది.

**వాసన్తనవరాత్రి ప్రారమ్భము:** వసన్తము ఋతువులలో శ్రేష్ఠమైనది. సకల జీవులకు ఆహ్లాద దాయకమైనది. సృష్టికి హేతువైనది. ఇట్టి ఋతువును (వసన్తుని) తొమ్మిదిరోజుల పూజలతో స్వాగతమివ్వాలని మన పెద్దలు సూచించారు. ఉగాదినాడు కలశస్థాపన చేసి, తొమ్మిది రోజులు నవరాత్రి పూజలుచేయాలి. ఈ పూజలలో ముఖ్యమైనవి రాత్రి జరిగే హరికథ, భజనాదులు.